# క్షణికావేశం

లక్ష్మీ రంగరాజన్

**"బ్రతుకు బుగ్గి చేసిన సారా" కథల పోటీలో ఈ వారం ఎన్నికయిన కథ**

కథా నిలయం
శ్రీకాకుళం




**"రంగి మొగుడు ఉరేసుకు చచ్చాడంట" పని పిల్ల చెప్పగానే స్తంభించిపోయాను నోటమాటరాక.**

క్రిందటివారమే పెళ్ళి రోజని యిద్దరూ వచ్చి దణ్ణం పెట్టి వెళ్ళారు. నిన్న కూడా చూసాను. అంతలోనే ఈ విపరీతమా! ఎటూ తోచలేదు. 'ఏమైందని' అడిగాను. "అదేంటో రెండు రోజులుగా యింట్లో ఒకటే గొడవంట. వాణ్ణి అందరూ కలిసి చితకబాదారట. 'నేను ఛస్తేగాని బుద్ధిరాదని, లోపలికెళ్ళి తలుపేసుకున్నాడట. అంతే, వాళ్ళు వాణ్ణి లెక్కచేయలేదు. ఉదయం చూస్తే ఉరేసుకు చచ్చున్నాడట." పనిపిల్ల జరిగింది చెప్పింది.

రోజూ ఉండే గొడవలేగా, తాగొద్దని నెత్తీ నోరు బాదుకుని ఉంటారు. వినుండడు. అయినా యిదేం పోయేకాలం. నిండా పాతికేళ్ళు లేవు చావాలని బుద్ధిపుట్టడమా! పాపం, రెండు పదులు కూడా దాటని రంగిని తలచుకుంటే కడుపు తరుక్కుపోయింది. పాలు, పెరుగు అమ్మే ఇల్లు గడుపుతోంది. రంగి మొగుడికి, గవర్నమెంటు ఆఫీసులో ప్యూన్ ఉద్యోగం. జీతం అంతా తాగడానికి, సిగరెట్లుకే సరిపోదు. పైగా ఆఫీసు నిండా అప్పులు, పేకాట, రేసులు, తాగుడు అన్నీ చెడ్డ అలవాట్లు. రంగికి స్వయాన మేనమామ. అందుకే రంగి తల్లి పెళ్ళయితే తమ్ముడు బాగుపడతాడని, పేరాశ పడి, కూతు ర్నిచ్చి పెళ్ళి చేసి గొంతుకోసిందనే చెప్పాలి.

పెళ్ళయిన ఏడాది దాక కాస్త కుదురుగానే ఉన్నాడు. సంతోష పడ్డంతసేపు పట్టలేదు. మళ్ళీ కథ మొదటి కొచ్చింది. చెడు సహవాసాలు, త్రాగుడు మొదలయ్యింది. అపుడప్పుడు నా దగ్గరకొచ్చి రంగి చెప్పుకు ఏడ్చేది. దీనికి తోడు ఓ పాప, బాబు. నిండా ఇద్దరికీ రెండేళ్ళుకూడా నిండలేదు. నడకనేర్చిన పాప, పాలు త్రాగే బాబు. ఈ పరిస్థితిల్లో వీళ్ళని వదిలి ఉరేసుకోడానికి మనసెలా వచ్చిందో.

ఆ సారాలో ఏముందోగాని జీవితాలు నాశనమై పోతున్నాయి. ప్రభుత్వం ఎంత రద్దు చేసి, కాపలా కాసినా, ఈ సారాని మాత్రం కూకటి వ్రేళ్ళతో పెకలించలేకపోతున్నారు. ఎన్నోసార్లు త్రాగి పడున్నాడని ఆఫీసునుంచి ఫోను చేస్తే పాపం, రంగి వెళ్ళి ఆటోలో తీసుకు వచ్చేది. దాన్ని తిట్టేవాడు, కొట్టేవాడు. అన్నీ సహిస్తూ వాడితో కాపురం చేసింది. చూడటానికి కాస్త బాగుండటంతో రంగి కూడా పెళ్ళికి ఒప్పేసుకుంది. పిచ్చి పిల్ల.

త్రాగుడు మైకంలో ఉరేసుకున్నాడట. తీరా విచారిస్తే తెలిసింది. నిన్నటి సాయంకాలం బాగా తాగి వచ్చి అందరిమీదా ఒకటే అరుపులు, కొట్టడం చేసాడుట. రంగి అడ్డుపడితే కాలితో తన్నాడుట. పాపం, తలుపు తలకి తగిలి దెబ్బ తగిలి రక్తం కారింది. అది చూసి ఉండబట్టలేక రంగి తల్లి, ప్రక్కవాళ్ళని పిలిచి, అరవడంతో, అందరి మీద చేయి చేసుకున్నాడు. ఊర్లో వాళ్ళు ఊరుకుంటారా, తాలా నాలుగు తగిలించారు. ఎన్నడూ లేని రోషం పొంగుకు వచ్చి అందరిచే నన్ను తన్నిస్తావా, నేను ఛస్తాను, రేపిలా బయటికి వెళ్ళను. ఉరేసుకుంటాను' అని గావు కేకలు పెట్టి అరవసాగాడుట.

యింట్లో వాళ్ళకి యిది అలవాటేగా అని పట్టించుకోలేదుట. తాగిన మైకంలో వాగుతాడు. ఉదయం లేస్తే జరిగిందంతా మరచి, మళ్ళీ మొదటి కొస్తాడు. వాడిమానాన వాణ్ణి వదిలేస్తే సరి. అని అంటూ వెళ్ళిపోయారట. విధి వైపరీత్యం. ఆ రోజు అలా వాడి తలన రాసి పెట్టి ఉంది. గదిలోకెళ్ళి తలుపేసుకున్నాడుట. పాపం, రంగి ఉండబట్టలేక, రెండు మూడు సార్లు తలుపు కొట్టి చూసిందట. బదులే రాలేదుట. భయపడి అమ్మని పిలిస్తే

## పుస్తకాలు


**శ్రీపతి కథలు - కవితలు - వ్యాసాలు**

రచయిత, కవి: **డా॥ యర్రంరెడ్డి శ్రీపతిరెడ్డి, ఎం.ఎ., ఎం.ఫిల్, పి.హెచ్.డి.**

రీడర్, తెలుగు శాఖ, వి.ఆర్. కళాశాల, నెల్లూరు.

మూల్యము: **రూ.100/-** పుటలు: **175**

ప్రతులకు: **శ్రీసుధా ప్రచురణలు,**
**24-11-1587-11బి,**
**వైభవ్ అపార్ట్‌మెంట్స్,**
**మాగుంట సుబ్బరామిరెడ్డి నగర్,**
**నెల్లూరు - 524003.**




శ్రీపతి కథలు మానవ వికాసాలు. కథల ఎన్నిక, రచయిత, సౌహార్దానికి ప్రతీక. ఇందలి కథలు సామాజిక స్పృహలు, మనోహ్లాదాలు, మనుగడ సత్యాలు. స్వీయకల్పనలతో, అనుభవైక వేద్యంతో, పూర్వకథల ఆకళింపుతో ఏర్చి కూర్చినది శ్రీపతి కథలు. ఊయల శీర్షిక పాఠక మనస్సులను ఊపగల కథల చతురిక. ఇక్కథలు పాండురంగని సన్నిధితో ప్రారంభించి, గోరు చుట్టు మీద బిల్లుపోటుతో కథాంతము చేశారు రచయిత. ఇకపోతే ఒక్కొక్క కథ ఒక్కొక్క వైవిధ్యాన్ని సంతరించుకొని సాగింది. నేటికాల వ్యవస్థకు అద్దం పట్టినవి శ్రీపతి కథలు. సామాజిక దృక్పథం, నైతిక విలువల మేళవింపు కథల గణనకు వన్నె తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు శ్రీ ఆనం వివేకానంద రెడ్డిగారికి అంకిత మీయ బడిన గ్రంథం. వారిచే ఆశీర్వదింప బడిన గ్రంథం ఈ శ్రీపతి కథలు.

శ్రీపతి వ్యాసాలు పఠితుల డెందాలకు విన్యాసాలు. "నేటి చదువులు - బ్రతుకు తెరువులు" తో ఆరంభించి, ఆంధ్ర మహాభారతంలో కీలకం సభాపర్వంతో ముగించారు. ఇక కవితా సుమాలను పరిశీలించగా శ్రీపతి కవితా సుమాలు - పినాకినీ జలమాధుర్యాలు. తన వారి మీద గౌరవమో! తిక్కన మీద యభిమానమో! సింహపురిపై ప్రియమో! మొత్తం మీద 'సింహపురి సిత్తరాలు', 'జానపద పసందులు' ప్రతి పఠితకానంద డోలలు. జనపద విన్యాసాల సొబగులు "ఆలయం" కవితతో ముగింపుజేశారు శ్రీపతి కవి. శ్రీపతి కథలు, వ్యాసాలు వ్యక్తి వికాసానికి స్పందనకు తార్కాణాలైతే, కవితా సుమాలు సాహిత్య విరాజితాలు, మానవీ మనుగడ కాదర్శాలు. మచ్చునకు కొన్ని "ఆంధ్ర భాష మన భాష సాంద్ర భాష", "తెలుగు తల్లి బిడ్డలం", "కాలచక్రమా కరుణించు" ఇత్యాదులు కోకొల్లలు. సాగరంలో విలువైనవున్నట్లే శ్రీపతి కవితలలో అమూల్యములెన్నో! పఠితలు అన్వేషించి ఆనంద లోకంలో విహరించండి. ప్రభుత్వంవారు, శ్రీపతి కవితలు చిన్నారి పాపల డెందాలకు హత్తుకొనుటకుపయుక్తమైన పాఠ్యగ్రంథాలలో చేర్పించదగినవి. బాలలకు పయుక్తమైనవి. భాషాభిమానయుక్తమైనవి. ఇట్టి చక్కని గ్రంథం రచించిన శ్రీపతిరెడ్డి సింహపురి సాహిత్య చింతామణియే! పాఠకులు, సాహితీ పిపాసకులు, పెద్దలు పిన్నలు, గ్రంథాలయాలు పై గ్రంథాన్ని తెప్పించుకొని ఉపయుక్తులగుదురని నా విశ్వాసం.

**ం- విద్వాన్ కో॥శ్రీ॥**

---

"వాడేం చావడుగాని, మనల్ని భయపెట్టడానికి అలా చేస్తున్నాడు వాడ్ని పట్టించుకోకుండా వుంటేనే వాడు దారిలోకి వస్తాడు, కానీ పాపం అని యిన్నాళ్ళు ఓపిగ్గా ఉంటే, మరీ ఈ మధ్య రెచ్చి పోతున్నాడు." అని చెప్పి తప్పుకుందట. పాపం, రంగి ఏం చేస్తుంది. వాళ్ళన్నది నిజమే, కొట్లు, తిట్లు, దెబ్బలు తిని తిని ఆ శరీరం మొద్దుబారి పోవడంతో మనసు రాయైపోయింది. తెల్లవారి లేచి చూస్తే జరిగిన విషయం యిది. అన్నంత పని చేసి, అందర్నీ వదిలి వెళ్ళిపోయాడు. క్రిందటివారమే యిద్దరూ వచ్చినప్పుడు, నేనూ మావారు వాడికి ఎంతో బుద్ధి చెప్పి పంపాము. ఇక మీదట మంచిగా వుంటా నమ్మా, తాగను సార్ నా భార్యా బిడ్డల మీద ఒట్టు అని మొసలి కన్నీరు కార్చి, అందర్నీ కన్నీటి సముద్రంలో ముంచి వెళ్ళిపోయాడు. సారావల్ల ఓ నిండు జీవితం నాశనం అయ్యిందే. అందునా వెళ్ళి చూసి వచ్చినప్పట్నుంచీ, నాకు అన్నం తిన బుద్ధి కాలేదు, నిద్ర పట్టలేదు. నాకే అధికారం వుంటే, ధైర్యం వుంటే వెంటనే అన్నీ సారా కొట్లని మూయించి, సారా సీసాల్ని కాల్చి పారేయనా! క్షణికావేశం, వాడి జీవితాన్ని బలి తీసుకుంది. భార్యా, పిల్లలు అనాథలైపోయారుగా, ఎన్నాళ్ళు రంగిని తల్లిదండ్రులు చూసుకోగలరు. ఇంకా నలుగురు అమ్మాయిలు, అబ్బాయిలున్నారు. వాళ్ళని చూడాలా వద్దా! గవర్నమెంటు ఉద్యోగం, కాబట్టి ఫామిలీ ఫెన్షన్ వస్తుంది. ఏదో ప్రయత్నిస్తే పిల్లలు పసివాళ్ళు కాబట్టి, ఆఫీసులో 'సర్వెంట్' ఉద్యోగం యిచ్చినా యివ్వగలరు. దాంతో రంగి జీవితం ముగిసిపోతుందా?

పిల్లల్ని పెంచాలి, చదివించాలి. చదువురాని రంగి ఎలా నెట్టుకు రాగలదు. ఆ సారాలో ఏం రుచో, ఏమోగాని, అలవాటుపడ్డ వాళ్లెవరూ తప్పించుకోలేక పోతున్నారు. ఎన్నో 'సెంటర్లు' త్రాగుడుకు అడిక్ట్ అయిన వాళ్ళని మార్చడానికి మందులిస్తున్నాయి. తనూ ఎన్నోసార్లు రంగికి చెప్పి చూసింది. ఎక్కడైనా చేర్పించండి అని- వింటేగా, అదేంటో వాళ్ల బుర్రకి ఎంత మంచిగా చెప్పినా ఎక్కదే.

వాడికేం హాయిగా పైకి చేరుకున్నాడు. ఆ దినం, ఆ శవం ముందు పసిపిల్లల్ని పక్కన వేసుకుని రంగి ఏడ్చిన ఏడ్పులు, గావు కేకలు, 'తాగుతూ అయినా, నా ముందుండే వాడివి, యిలా పోయావే, నా బ్రతుకేంగానూ, ఈ పిల్లల్ని ఎలా సాకను, నేనూ చస్తాను' అని తల కొట్టుకుని ఏడవసాగింది. యింకా ఆ దృశ్యం నా కళ్ళ ముందే ఉంది. యిలా ఎన్ని జీవితాలు నాశనం అవుతున్నాయో. ఏమో! అందర్నీ తలచుకుంటే కడుపు తరుక్కుపోయింది. నేను సగటు మనిషిని, సానుభూతి చూపగలను కానీ, తగిన చర్య తీసుకుని, కాపాడలేను కదా! నా మనసులోనే రంగిని తలచుకుని మదన పడసాగాను. అయిదేళ్ళ నుంచి రంగి తెలుసు. ఫ్రాకులు, లంగాలు, ఓణీలు, చీరలు అన్నిట్లో రంగిని చూసిన నేను ఈనాటి రంగిని చూడలేకపోతున్నాను. పాపం, రంగీ! *

**ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది. - ఎడిటర్**